# వెదురు (బ్యాంబు)

- ✧ వెదురును పేదవాడి కలప, పచ్చ బంగారం అని మరియు ప్రజల స్నేహితుడు అని అందురు.
- ✧ భారతదేశంలో 23 జాతులకు చెందిన 136 రకాలైన దేశీయ మరియు విదేశీ వెదురు రకాలు అందుబాటులో ఉన్నవి.
- ✧ ఇది ఆకురాల్చు మరియు సతత హరిత మొక్కగా ప్రసిద్ధి.
- ✧ వెదురు ఒక లీటరు నీటిని తీసుకుని 6.6 గ్రాముల కలప ఇచ్చును.

## వ్యాప్తి:

మన దేశంలో 13.7 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో కలదు. 12.5 మిలియన్ మెట్రిక్ టన్నుల దిగుబడి కలిగి ఉన్నది. (తెలంగాణలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ అడవులల్లో విరివిగా ఉన్నది). తేమ గల వాగుల వెంబడి, పర్వత కొండవాలు వెంబడి తేమ వాతావరణం గల లోయలలో, కొండ ప్రాంతాలలో, పల్లపు ప్రాంతాలలోను, ఉష్ణ, సమశీతోష్ణస్థితి మరియు శీతల ప్రదేశాలలో పెరుగుతుంది. సముద్ర మట్టానికి 4000 మీటర్ల ఎత్తు ఉన్న ప్రాంతాలలో కూడా పెంచవచ్చు. వెదురు కి $8^{0}c$- $36^{0}c$ ఉష్ణోగ్రత మరియు సగటు వర్షపాతం 1000 మీ.మీ. అవసరం. గాలిలో తేమ ఎక్కువగా ఉంటే బాగా పెరుగుతుంది.

## నేలలు:

ఇసుకతో కూడిన బంకమన్ను, ఎర్ర నేలలు, నల్లరేగడి నేలలు అనుకూలము. ముఖ్యంగా చౌడు మరియు ఆమ్లనేలలు వెదురు పెంచటానికి పనికిరావు. నేలలో ఉదజని సూచిక 6.5 - 7.5 వరకు ఉండాలి. 2 అడుగుల వరకు మంచి మట్టి ఉంటే వెదురు బాగా పెరుగుతుంది.

## రకాలు:

**డెంద్రోకెలామస్ స్ట్రిక్టస్ :** ఇది సాధారణంగా ఎక్కువ విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నది. ఇది గట్టి బొంగు జాతి కానీ మధ్యలో చిన్న రంధ్రము ఉండును. గరుకుగా ఉన్న నేల, మంచి నీటి వసతి గల పొడి నెలలో పెరుగుతుంది (సన్నగా, గట్టిగా ఉండును). ఇది ముళ్ళ లేని రకము.

**బంబూస అరుండినేరియా:** ఇది సాధారంగా ఇసుకతో కూడిన బంకమన్ను నేలల్లోను, రాళ్ళు కలిగిన బంకమన్ను నేలలో పెరుగుతుంది. దీని బొంగు లోపల బోలుగా ఉండును. కణుపులు దగ్గరగా ఉండును. ఇది ముళ్ళ కలిగిన రకము. చెట్టు నుండి బొంగులను విడదీయుట కష్టము.

**రైతు పొలాల్లో ప్రస్తుతం సాగుకు అనుకూలమైన రకాలు:**

**బంబూస బాల్ కోవా (భీమా వెదురు) :** ఇది ముఖ్యంగా భాగా ఎత్తుగా మరియు నీటారుగా పెరిగే మొక్క. దీని కణపులు దగ్గరగా మరియు గట్టిగా ఉండి చిన్న రంధ్రం ఉండును. ఇది చాలా ఎక్కువ దిగుబడినిచ్చు రకము, కలపకు మరియు ఇంటి వస్తువుల తయారీకి మరియు పనులకు ఉపయోగపడును. తడి ఎక్కువగా ఉన్న సన్నటి బంకమట్టి నేలలు అనుకూలం. ఇది ఎక్కువ దిగుబడినిచ్చు రకము, ఇది 30 - 45 సంవత్సరాలకు ఒకసారి పుష్పించును.

**డెన్డ్రోకాలమస్ స్ట్రాక్సి:** ఈ రకము గరుకుగా ఉన్న మంచినీటి వసతి గల పొడి నేలల్లో బాగా పెరుగును. కొండరాయి, చదును భూములు అనుకూలం. ఇది ఎక్కువ తడిగల ప్రదేశాలలో పెరగదు. గులక బంక మట్టి నేలలు ఇష్టపడదు. వెదురు బొంగులు ప్రక్క కొమ్మలు లేకుండా సాఫీగా ఉండును.

**డెన్డ్రోకాలమస్ హామిల్టోని:** ఈ వెదురు మొక్కకు సారవంతమైన బంకమట్టి ఇసుక నేలలు అనుకూలము. తడిగా ఉండే ప్రాంతాలు అనగా అధిక వర్షపాతం గల జిల్లాలైన అదిలాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, ఆసిఫాబాద్, లోయలు, వాగుల వెంబడి పెంచవచ్చును. దీని ఆకులలో సిలికేట్ తక్కువగా ఉంది పశుగ్రాసముగా కూడా వాడవచ్చును. ఇది 30 సంవత్సరాలకు ఒకసారి పుష్పించును.

**బంబూస టుల్డా :** ఈ రకం వెదురు నదీ ప్రవాహము వెంబడి ఉన్న గుళకరాళ్ళ నేలల్లో తడిగా ఉన్న ప్రదేశాలు ఇష్టపడుతాయి. ఇది దక్షిణ పీఠభూమిలోని అడవులల్లో కనిపిస్తుంది. ఇది 35-60 ఒకసారి ఒకసారి పుష్పించును.

**డెన్డ్రోకాలమస్ ఆస్పర్ :** ఈ వెదురు మొక్క ఈశాన్య రాష్ట్రాలల్లో వ్యాపించి ఉన్నది, దీనిని కూరగాయగా వాడుదురు. మొలిచే 4 -5 రోజుల వయసు కలిగి, 1 - 1.5 అడుగుల ఎత్తు మొలిచిన కాండము సూదిలా ఉన్న త్రికోణపు లేత కొమ్మలు కూరగాయలుగా వాడవచ్చును. ఇది 30 సంవత్సరాలకు ఒకసారి పుష్పించును.

**ప్రవర్ధనము :** ముఖ్యంగా వెదురు కొరకు పెంచే రకాలలో ఒక్కో రకాన్ని బట్టి 7-120 సంవత్సరాలకు ఒకసారి పుష్పించిన తర్వాత చెట్టు చనిపోతుంది. ఒక ప్రదేశంలో జన్మించిన విత్తనాన్ని ఏ ప్రదేశంలో నాటినా దాని పుష్పించే విధానంలో మాత్రం ఏ మార్పు ఉండదు.

**అ. విత్తనాలు:** వెదురు వెదురు నవంబరు నుండి మార్చి నెల వరకు పుష్పించి విత్తనాలు ఏప్రిల్, మే నెలలో పక్వానికి వస్తాయి. తొలకరిలో విత్తనాలను నారుమడిలలో పోసుకుని వీటిని 4×7 సెం.మీ. సంచులలో జనవరిలో నాటాలి. అధిక వర్షపాతం గల నెలలో (జూన్ చివరికి) మొలకెత్తుతుంది. సాధారణంగా 5-10 రోజులలోపు మొలకెత్తుతుంది. సాధారణంగా ఫాలిథిన్ సంచులలో విత్తనాలు నాటినప్పుడు మొలక శాతం ఎక్కువగా ఉంటుంది.

**ఆ. శాఖీయపునరుత్పత్తి:** ఈ పద్ధతిలో శాఖీయ భాగాలైన రైజోమ్లు, చిన్నకాండాలు, కాండం శాఖల పిలక మొక్కలను ఉపయోగిస్తారు.

**ఇ. చెట్ల గుంపుల విభజన:** సింపొడిమల్ రైజోమ్ల మీద ఏర్పడే మొగ్గలు వేసవిలోను, వర్షాకాలంలోనూ మొదలవుతుంది. 1-2 సంవత్సరాల వయసున్న కండాల నుండి పొందిన ఆఫ్ సెట్లు మంచి ఫలితాలనిస్తాయి. రైజోమ్ లను మే, జూన్ లలో విడదీయలి.

**ఈ. టిష్యూకల్చర్:** టిష్యూకల్చర్ ద్వారా వెదురు మొక్కలు ఉత్పత్తి చేయబడును

**మొక్కలు నాటుట:** మొదట భూమిని బాగా కలియ దున్ని 5×5 మీటర్ల ఎడంలో 60×60×60 సెం.మీ. గుంతలను తవ్వి వాటిలో బాగా చివికిన 25 కిలోల పశువుల ఎరువు వేసి పై మట్టితో కలపాలి. ఈ విధంగా నాటిన ఏకరాకు 160 మొక్కలను నాటవచ్చును.

పంట పొలాల్లో గట్ల చుట్టూ 2 మీటర్ల ఎడంతో పెంచవచ్చును. అదే తోటగానైతే 5×5 మీటర్ల ఎడంలో నాటుకోవాలి.

**ప్రిసేషన్ ఫార్మింగ్**లో వరుస × వరుస 8'×8', మొక్క మొక్కకు 4'×4' రెండు వరుసల తర్వాత 12' వదిలి మరియు 8'×8', 4'×4' పెంచినట్లైతే ఒక ఎకరానికి 1000 మొక్కలు నాటవచ్చును.

**దిగుబడి:**

- ✧ 4 సంవత్సరముల తరువాత మంచి దిగుబడి ఇచ్చును.
- ✧ 5 వ సంవత్సరము నుండి సంవత్సరానికి ఎకరాకు దిగుబడి 10 నుండి 14 టన్నులు వచ్చును.

✧ ప్రిసేషన్ ఫార్మింగ్ ద్వారా 3 సంవత్సరము నుండి ఎకరాకు 40 టన్నులు దిగుబడి వచ్చును.

**పంటకోత:** 6వ సంవత్సరం నుండి పొదకు 6 నుండి 10 బొంగుల చొప్పున పంటకోత చేయవచ్చును లేదా (N+7) పద్ధతిలో కూడా నరకవచ్చును. N= ఆ సంవత్సరం పుట్టిన వెదురు బొంగులు మరియు పాతబొంగులు (7) వదలాలి.

**ప్రభుత్వ రాయితీ వివరాలు:**

✧ తెలంగాణలోని ప్రభుత్వ/ప్రభుత్వ రంగ సంస్థల/గ్రామ కంఠం భూముల్లో 100% రాయితీ ఇవ్వబడును. మొదటి సంవత్సరం రూ.20,000/-, రెండవ సంవత్సరం రూ.12,000/- మరియు మూడవ సంవత్సరం రూ.8000/-. దీనిని బ్రతికిన మొక్కల ఆధారంగా ఇవ్వబడును.

✧ తెలంగాణలోని ప్రతి రైతుకు గల భూమిలో సాగు చేసిన వెదురు విస్తీర్ణం ఆధారంగా ఒక రైతుకు గరిష్టంగా 2.00 హెక్టార్ల వరకు రాయితీ ఇవ్వబడును.

✧ మొక్కకు మొక్కకు దూరం 5 మీటర్లు x 5 మీటర్లు, ఎకరానికి 167 మొక్కలు.

✧ ఎకరానికి సాగుబడి ఖర్చు: రూ.40,000/-, ఒక హెక్టార్ కు రూ.1,00,000/-. దీనిని మూడు సంవత్సరాలకు 50 : 30 : 20 నిష్పత్తిలో 50% విడుదల చెయ్యబడును అనగా రూ.20,000/- ఎకరానికి, మొదటి సంవత్సరం రూ.10,000/-, రెండవ సంవత్సరం రూ.6000/- మరియు మూడవ సంవత్సరం రూ.4000/-.

✧ రైతు పొలాల్లో, పొలం గట్లపై పెంచుటకు (boundaryplantation), 2 మీ. x 2 మీ దూరంలో మొక్కలు నాటిన, ఎకరానికి పొలం గట్లపై 130 మొక్కలు వచ్చును.

✧ ప్రభుత్వ రాయితీ 50% అనగా మొక్కకు రూ.120/-. మొదటి సంవత్సరం రూ.7800/-, రెండవ సంవత్సరం రూ.4680/- మరియు మూడవ సంవత్సరం రూ.3120/-, గరిష్ట పరిమితి 2 హెక్టర్లు.

✧ రైతులు 2 హెక్టార్లకు మించి సాగు చేయదలిచిన వారికి 20% ప్రభుత్వ రాయితీ ఎకరానికి రూ.8000/-, మూడు సంవత్సరాలల్లో రూ.4000/-, రూ.2400/-, రూ.1600/- ఇవ్వబడును.

**పూర్తి వివరాలకు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారులను ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు**

ఆదిలాబాద్ - 7997724995, భద్రాద్రి కొత్తగూడెం - 7997725142, జగిత్యాల్ - 7997725061
జనగాం - 7997725116, జయశంకర్ భూపాలపల్లి - 7997725100, జోగులాంబ గద్వాల్ - 7997725196
కామారెడ్డి - 7997725328, కరీంనగర్ -7997725044, ఖమ్మం - 7997725126,
కొమురంభీం ఆసిఫాబాద్ - 7997725039, మహబూబాబాద్ - 7997725108,
మహబూబ్‌నగర్ - 7997725160, మంచిర్యాల్ - 7997725027 , మెదక్ - 7997725284,
మేడ్చల్ - 7997725259, నాగర్‌కర్నూల్ - 7997725181, నల్గొండ - 7997725341, నిర్మల్ - 7997725014,
నిజామాబాదు - 7997725309, పెద్దపల్లి - 7997725054, రాజన్నసిరిసిల్ల - 7997725061,
రంగారెడ్డి - 7997725236, సంగారెడ్డి - 7997725264 సిద్దిపేట - 7997725292,
సూర్యాపేట్ - 7997725374, వికారాబాద్ - 7997725219, వనపర్తి - 7997725209,
వరంగల్ రూరల్ - 7997725084, వరంగల్ అర్బన్ - 7997725084 యాదాద్రి, 7997725394

**సంచాలకులు / మిషన్ డైరెక్టర్, రాష్ట్ర వెదురు మిషన్**
**ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్.**

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యాన
మరియు
పట్టు పరిశ్రమ శాఖ



**గౌ॥ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం

# వెదురు

